



# మనం

నల్లగొండ

సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం | 20 | జనవరి | 2023 | పేజీలు : 4


# కంటి వెలుగు దేశానికి వెలుగు: మంత్రి జగదీష్‌రెడ్డి

**ప్రభుత్వం అమలు పరుస్తున్న పథకాలను చూసి మెచ్చుకుంటున్న ఇతర రాష్ట్ర ముఖ్యమంత్రులు**

**ప్రజలందరూ కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

**ఉమ్మడి జిల్లాలలో 22లక్షల మందికి పరీక్షలు లక్ష్యం**



**సూర్యాపేట, మనం ప్రతినిధి(జనవరి 19మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు దేశానికి ఆదర్శమని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. గురువారం సూర్యాపేట మున్సిపాలిటి పరిధి కుడకుడలోని ఒకటో వార్డు, జిల్లా పరిషత్ హైస్కూల్ నందు రెండవ విడత తెలంగాణ కంటి వెలుగు కార్యక్రమాన్ని రాజ్యాసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్, జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటేల్‌తో కలిసి లాంచనంగా ప్రారంభించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే వైవిద్యం రంగాలలో దేశానికే రోల్ మోడల్‌గా నిలిచిన తెలంగాణ రాష్ట్రం కంటి వెలుగు కార్యక్రమంతో వైద్య రంగంలో కూడా రోల్ వె ాడ ల్ అయిందన్నారు. గతంలో ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లాలంటే నేను రాను బిడ్డో సర్కారు దావకానకు నుండి సర్కార్ వైద్యం మాత్రమే కావాలి అనే రోజులు తెలంగాణలో వచ్చాయన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, వైస్ ఛైర్మన్ పుట్టా కిశోర్, డిఎంఅడ్‌హెచ్‌వో కోటాచలం, ఆర్డీవో రాజేంద్రకుమార్, వార్డు కౌన్సలర్ పద్మ, డీఎస్పీ నాగభూషణం, డిప్యూటి డీఎంహెచ్‌వో హర్షవర్ధన్ సిబ్బంది పాల్గొన్నారు.



## కంటి వెలుగు కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్





**నాగారం/జాజిరెడ్డిగూడెం జనవరి19(మనం న్యూస్):** మండల కేంద్రంలోని కంటి వెలుగు కేంద్రాన్ని గురువారం జిల్లా కలెక్టర్ హేమంత్‌కేశవ్ పాటేల్ పరిశీలించారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కంటి వెలుగుకార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని అలాగే ప్రభుత్వం కంప్యూటర్ పరీక్షలు నిర్వహించి వెనువెంటనే మందులు, అద్దాలను పంపిణి చేస్తుందని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ కూరం మణివెంకన్న, తహసిల్దార్ హరిచంద్రప్రసాద్, ఎంపీడీవో శోభారాణి, సీపీఓ వెంకటేశ్వర్లు, ఎంఎస్‌వో రమేష్, సంద్యారాణి, ఎంపీవో దార శ్రీనివాస్, సర్పంచ్ స్వప్న, ఉపసర్పంచ్ కన్నెబోయిన భద్రయ్య, ఆశావర్కర్లు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

**జాజిరెడ్డిగూడెంలో..........**

జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని గురువారం సూర్యాపేట జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్‌పాటేల్ పరిశీలించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మాకంగా ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రవమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కల్గకుండా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణ కంటి వెలుగు...

# దేశానికి వెలుగు

**ఎమ్మెల్యే రవీంద్రకుమార్**

**....అంధత్వ నిర్మూలనకు కృషి చేయాలి**



**చింతపల్లి జనవరి 19(మనం న్యూస్):** తెలంగాణ కంటి వెలుగు దేశానికి వెలుగులాంటిదని, అందరూ సద్వినియోగం చేసు కోవాలని దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. చింతపల్లి మండలంతో పాటు, మధనాపురంలో రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని గురువారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.......భౌతికంగా చూపు కోల్పోయిన వారికి తిరిగి చూపు ప్రసాధించడానికి చేపట్టిన కార్యక్రమమే కంటి వెలుగు అన్నారు. సమాజంలోని సాధారణంగా పని చేసుకునే వారు తమ చూపు నిర్లక్ష్యం చేస్తున్న నేపథ్యంలో ప్రభుత్వమే వారి వద్దకు వెళ్లి ఉచితంగా పరీక్షలు నిర్వహించి చూపును ఇవ్వాలనే ఆలోచనతో సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టినదే కంటి వెలుగన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా 22 లక్షల మందికి ఉచితంగా పరీక్షలు నిర్వహిస్తున్నా మన్నారు. 18 ఏళ్లు నుంచి వృద్దుల వరకు కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జిల్లా కలెక్టర్ ఎ.భాస్కర్, మునుగోడు మాజీ శాసన సభ్యులు ఉజ్జిని యాదగిరి రావు, దేవరకొండ ఆర్డీవో గోపీరాం, చింతపల్లి ఎంపీపీ కొండూరి భవానీ పవన్ కుమార్, జడ్పీటీసీ సభ్యురాలు కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి, డిప్యూటీ డీఎంహెచ్‌వో కృష్ణకుమారి, ఎంపీడీవో రాజు, తహసీల్దార్ విశాలక్షీ, చింతపల్లి సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి, మదనాపురం గ్రామ సర్పంచి ఉడుత అఖిల, ఎంపీటీసీ సభ్యులు ఎల్లంకీ వరలక్ష్మీ ఆశోక్, కుంభం శ్వేత శ్రీశైలంగౌడ్, నల్లవెళ్లి సదానందం, సింగిల్ విండో ఛైర్మన్ లింగంపల్లి వెంకటయ్య,మండల పార్టీ అధ్యక్షుడు దొంతం చంద్రశేఖర్ రెడ్డి, మాల్ వ్యవసాయ కమిటీ వెస్ ఛైర్మన్ గోపిడి కిష్టారెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకులు కొండూరి శ్రీనివాస్, మాస భాస్కర్, బాదేపల్లి పులిరాజ్‌గౌడ్, నిరంజన్ గౌడ్, అక్రంయాదవ్, గ్రామశాఖాధ్యక్షుడు ఆకుతోట నరసింహా, ఎండి.ఖలేద్, మల్లోజు గోపి, కాశగోని యాదయ్య, మల్లోజు జగన్, జిట్ట జగన్, గడ్డం శేఖర్ గౌడ్, రత్నాల వేణు, కొప్పుల రాములు, నేనావత్ సుమన్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యత : ఎమ్మెల్యే






**తిరుమలగిరి/తుంగతుర్తి/నాగారం/జాజిరెడ్డిగూడెం/నకిరేకల్, జనవరి19(మనం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం విద్య వైద్య రంగానికి అధిక ప్రాధాన్య ఇస్తుందని తుంగతుర్తి ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. గురువారం మండలంలోని తొండ గ్రామంలో కంటి వెలుగు రెండో విడత కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాల నుండి 60 సంవత్సరాలు పైబడిన అందరికి ఎన్ని రోజులైనా ఉచితంగా వైద్య ప్రదర్శన నిర్వహించి అవసరం ఉన్నవారికి శాస్త్ర చికిత్సలు ప్రభుత్వం ఉచితంగా చేస్తున్నదని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఏక్కడ ప్రవేశపెట్టని సంక్షేమ పథకాలు తెలంగాణలో మాత్రమే ప్రవేశపెట్టారన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ మోహన్‌రావు, డాక్టర్ మల్లెల వందన, ఎంపీపీ నెమరుగొమ్ముల స్నేహలత, మున్సిపల్ ఛైర్‌పర్సన్ పోతరాజు రజినిరాజశేఖర్, వైస ఛైర్మన్ రఘునందన్‌రెడ్డి, జడ్పీటీసీ దూపటి అంజలి, పీఏసీఎస్ ఛైర్మన్ పాలెపు చంద్రశేఖర్, సర్పంచ్ శాతవాహనరావు, తహసిల్దార్ రమణారెడ్డి, ఎంపీడీవో ఉమేష్‌చారి, సీహెచ్‌వో బిచ్చునాయక్, ఆశర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

**తుంగతుర్తిలో.........**

రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్ఠాత్మాకంగా ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ గుజ్జ దీపికయుగేందర్‌రావు అన్నారు. ఈసందర్బంగా ఆమె మాట్లాడుతూ మానవ శరీరంలో అన్నింటికంటే ప్రధానమైన అవయవం కంటి చూపని దానిపట్ల నిర్లక్ష్యం వహిస్తే శాశ్వతంగా చూపు కోల్పోతామని లక్ష్యలాది మందిని చైతన్య పరిచి వారిని ఆదుకోంవాలని దృఢ సంకల్పంతో ముఖ్యమంత్రి కుపీసీఆర్ ఆలోచన పుట్టిందే కంటి వెలుగు కార్యక్రమం





అన్నారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షుడు గుండగాని కవితరాములుగౌడ్, డీసీబీ డీసీఎంఎస్ డైరెక్టర్ గుడిపాటి సైదులు, ఎంపీడీవో భీమ్‌సింగ్, తహసిల్దార్ రాంప్రసాద్, మెడికల్ ఆఫీసర్ నాగునాయక్ తదితరులు పాల్గొన్నారు.

**నాగారంలో...........**

కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తుంగతుర్తి ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. గురువారం నాగారం మండల కేంద్రంలో కంటి వెలుగు రెండ విడత కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 20 నుండి 25శాతం మంది ప్రజలు కంటి సంబందించిన వ్యాధులతో బాదపడుతున్నారని వారి కోసమే కంటి వెలుగు కార్యక్రమానికి ముఖ్యమంత్రి కేసీఆర్ శ్రీకారం చుట్టారన్నారు. ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్ మోహన్‌రావు, డీఐఓ వెంకటరమణ, సీపీఓ



వెంకటేశ్వర్లు, ఎంపీపీ కూరం మణివెంకన్న, మార్కెట్ వైస్ ఛైర్మన్ రాంరెడ్డి, పీఏసీఎస్ ఛైర్మన్ చంద్రశేఖర్, మాజీ మార్కెట్ వైస్ ఛైర్మన్ గుండగాని అంబయ్యగౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కళ్లెట్లపల్లి ఉప్పలయ్య, తహసిల్దార్ హరిచంద్రప్రసాద్, ఎంపీడీవో శోభారాణి, డాక్టర్ హర్షవర్దన్, కె. ఉమా, సర్పంచ్ చిప్పలపల్లి స్వప్న, ఉపసర్పంచ్ కన్నెబోయిన భద్రయ్య, దోమల బాలమల్లు, పొదిల రమేష్, చిప్పలపల్లి సోమయ్య, చంద్రమౌళి, ఎర్ర యాదగిరి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు ఎంపీటీసీ తదితరులు పాల్గొన్నారు.

**తిరుమలగిరిలో............**

ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని మున్సిపల్ పరిధిలోని నిలిబండ తండాలో రెండో విడత మున్సిపల్ ఛైర్‌పర్సన్ పోతరాజు రజినిరాజశేఖర్ ప్రారంభించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ రఘునందన్‌రెడ్డి, మున్సిపల్ కమీషనర్ శ్రీను, మార్కెట్ కమిటీ ఛైర్మన్ కొమ్మినేని స్రవంతిసతీష్, వార్డు కౌన్సలర్‌లు బాస్కర్, శ్రీలత, సరిత, ప్రియలత, వైద్య అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**జాజిరెడ్డిగూడెం.........**

జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలో కంటి వెలుగు రెండో విడత కార్యక్రమాన్ని ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మినర్సయ్య, జడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌లు ప్రారంభించారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ కుంభం ఉషారాణినాగరాజు, ఎంపీడీవో విజయ, తహసిల్దార్ యాదగిరిరెడ్డి, ఎంపీవో సందీప్, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**నకిరేకల్...........**

రెండవ విడత కంటి వెలుగు శిబిరంను నకిరేకల్ జడ్పీటీసీ మాద ధనలక్ష్మి నగేష్‌గౌడ్ ప్రారంభించారు. ఈసందర్బంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వైద్య, ఆరోగ్యశాఖ ద్వారా నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య ఆదేశాల మేరకు నకిరేకల్ నియోజకవర్గంలో ఓగోడ్, నడిగూడెం గ్రామములో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఓగోడ్‌లలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో సర్పంచ్‌లు అబ్బాగోని విజయలక్ష్మిశ్రీనివాస్, మాద నాగరాజు, ఎంపీటీసీ సాగర్, ఉపసర్పంచ్ పిట్ట సత్యనారాయణరెడ్డి, డాక్టర్లు యోగస్వీ, మురళీమోహన్, సుకన్య, నర్సింహాచారి, వెంకన్న, రామకృష్ణ, జయమ్మ, సరోజన, శ్రీలత, జ్యోతి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## సహ విద్యార్థుల ఆర్థిక సాయం



**పెన్‌పహాడ్, జనవరి 19 (మనం న్యూస్):** మండల పరిధిలోని దోసపహాడ్ గ్రామానికి చెందిన ఇటీవల ఆనారోగ్యంతో సాల్వోజు నరేందర్ మృతి చెందాడు. కాగా నరేందర్‌తో కలిసి 10వ తరగతి చదువుకున్న 2001-2002 నాగులపాటి అన్నారం జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్దులు విషయం తెలుసుకొని రూ. 40వేల ఆర్థిక సాయం గురువారం భార్య ఉమ పిల్లలు భవ్య, భార్గవిలకు పాలకూరి రవికుమార్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ నరేందర్ పిల్లల చదువులకు ఈడబ్బు సహాయం పడితే బాగుంటుందని ఆశించారు. గతంలో కూడా అన్నారం గ్రామానికి చెందిన బాబా తల్లి ఆనారోగ్యంతో ఉండగా చికిత్స ఖర్చులకు ఆర్థిక సాయం చేశారు. కాగా ఆపదలో వున్న మిత్రులకు తోడుగానిలడుతున్నందున పలువురు అభినందించారు. ఈకార్యక్రమంలో నకిరికంటి వెంకన్న, గుంపుల వెంకన్న, కంచి వెంకన్న, సుందరయ్య, పొడపంగి సామేల్, నరేష్, ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత పశువైద్య శిబిరాన్ని రైతులు వినియోగించుకోవాలి

**తిరుమలగిరి, జనవరి19(మనం న్యూస్):** పాడి పవుగణాభివృద్ధి కోసం ప్రభుత్వం నిర్వహిస్తున్న ఉచిత పశువైద్య శిబిరాన్ని రైతులు వినియోగించుకోవాలని ఏడీ డాక్టర్ రవిప్రసాద్ కోరారు. గురువారం మండలంలోని తాటిపాముల గ్రామంలో ఉచిత పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ పశువైద్యశాఖ ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలో పశువులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో డాక్టర్ రజిత, డాక్టర్ మమత, గోపాల మిత్ర, రైతులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ గ్రామశాఖ ఉపాధ్యక్షుడు

**నాగారం, జనవరి19(మనం న్యూస్):** మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ గ్రామశాఖ ఉపాధ్యక్షులు ఆవుల నరేష్ గురువారం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు లింగయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ నాగారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విదానాలను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ కన్నెబోయిన వెంకటబిక్షం, గ్రామశాఖ అధ్యక్షుడు మంగదుడ్ల దశరథ, సీనియర్ నాయకులు జాజుల వీరయ్య, యాకస్వామి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ ఉపసర్పంచ్

**నాగారం, జనవరి19(మనం న్యూస్):** భారత రాష్ట్ర సమితి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై నాగారం మండల పరిధిలోని పేరబోయినగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ఉపసర్పంచ్ కడారి సత్తయ్యతో పాటు 50మంది కాంగ్రెస్ కార్యకర్తలు తిరుమలగిరిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో తిరుమలగిరి మార్కెట్ వైస్ ఛైర్మన్ యానాల రాంరెడ్డి, మాజీ వైస్‌ఛైర్మన్ గుండగాని అంబయ్యగౌడ్, ఎంపీటీసీ వడ్డే పరుశరాములు, మార్కెట్ డైరెక్టర్లు మంచినీళ్ల మహేందర్, చిల్లర చంద్రమౌళి, దోమల బాలమల్లు, తరాల ఆంజనేయులు, రాంమ్మూర్తి, ప్రేమయ్య, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు పథకం దేశానికి ఆదర్శం

### ::ప్రజలందరూ కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి.
### ::కంటి వెలుగుని అందరం కలిసి విజయవంతం చేద్దాం::ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్





**కోదాడ, జనవరి 19, మనం న్యూస్:** తెలంగాణ ప్రభుత్వ ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న రెండవ దఫా కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు.గురువారం కోదాడ పట్టనంలో కోమరబండ,లక్ష్మీపురం,19వ వార్డు లో ఎర్పాటు చేసిన రెండోవ విడత కంటి వెలుగు కార్యక్రమానికి ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో వున్న ప్రతి ఒక్కరికి కంటి పరిక్ష జరిగేలా అధికారులు భాద్యత తీసుకోవాలని అన్నారు.ముఖ్యమంత్రి కేసిఆర్ ఎంతో ముందు చూపుతో పెట్టిన ఈ కంటి వెలుగు కార్యక్రమాన్ని అందరం కలిసి విజయవంతం చేద్దాం అని అన్నారు.గ్రామాలలో కంటి చూపు సమస్యతో బాదపడే వారి బాధలు తీర్చేందుకు సీఎం కేసిఆర్ కంటి వెలుగు అనే కార్యక్రమాన్ని ప్రారంభించారు.మొదటి కంటి వెలుగు కార్యక్రమం ఎంతో విజయవంతం అయిందన్నారు.ఈ సారి దానిని మించి రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమం విజయవంతం చేయాలన్నారు.కంటి వెలుగుకు కావల్సిన సౌకర్యాలు గ్రామాలలో కల్పించాలని అన్నారు.పట్టనంలో వున్న ప్రతి ఒక్క అధికారులు,నేతలు ఇంటికెళ్లి ఈ కార్యక్రమం వద్దకు తీసుకోచ్చి పరిక్షలు చేయించాలన్నారు.అవసరమైన వారికి ఉచితంగా ఆపరేషన్ కూడా చేయిస్తారని అన్నారు.అవసరమైన వారికి ఉచితంగా మందులు కంటి అద్దాలు అందిస్తారని తెలిపారు.పట్టణంలో వున్న ప్రతి ఒక్కరికి పరిక్షలు జరిగేలా అధికారులు బాధ్యత తీసుకోవాలన్నారు.కంటి వెలుగు క్యాంప్ జరిగే రోజు వార్డు సిబ్బంది అంతా అక్కడే ఉండి ఏర్పాటు చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కిషోర్‌కుమార్, డీఎస్పీ వెంకటేశ్వరరెడ్డి,మున్సిపల్ కమీషనర్ మహేశ్వర్‌రెడ్డి, డిప్యూటి డిఎంఅండ్‌హెచ్ఓ నిరంజన్,కంటి వెలుగు ప్రత్యేక అధికారి రామారావు నాయక్,జిల్లా అసంక్రమిక వ్యాధుల ప్రత్యేక అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి,కంటి వెలుగు శిభిరం వైద్యాధికారి డాక్టర్ విరేంద్రనాథ్,డాక్టర్ శైలజ,మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బుర్ర సుధారాణి పుల్లారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ వెంపటి పద్మ మధుసూదన్,పట్టణ పార్టీ అధ్యక్షులు చందు నాగేశ్వరరావు,మహిళ అధ్యక్షురాలు రోజారమణి, కౌన్సిలర్లు మామిడి పద్మావతి,అలవాల అపర్ణ వెంకట్,కల్లూరి పద్మజ, బెజవాడ శిరీష,కందుల చంద్రశేఖర్,కోట మధు, ఖదీర్‌పాషా,సాధిక్,వేదర లలిత,కోల్లా లక్ష్మిప్రసన్న కోటిరెడ్డి, టిఆర్ఎస్ నాయకులు అనంత సైదయ్య,నిజం పోటు రంగారావు, రాయపూడి వెంకటనారాయణ,సంపేట ఉపేందర్,సంగిశెట్టి గోపాల్ క్యాంప్ సూపర్వైజర్ కేజమ్మ,ఎఎన్ఎం రాధాకుమారి,ఎఎన్ఎం వీరలక్ష్మి,పీఎంఓ లింగయ్య,ఆశా కార్యకర్తలు సత్యవతి, సావిత్రి, ఉపేంద్రమ్మ, నాగేంద్ర, సుజాత, పద్మ, బిందు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండవవిడత కంటి వెలుగు



**నాగార్జునసాగర్, జనవరి 19(మనం న్యూస్) :** నందికొండ మున్సిపాలిటీలోని సెయింట్ జోసెఫ్ పాఠశాలలో శాసనమండలి సభ్యులు మంకెన కోమటిరెడ్డి గురువారం కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభించారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ కంటివెలుగు ఒక అద్భుత కార్యక్రమం అని, సీఎం కేసిఆర్ నాయకత్వంలో ప్రజల ఆరోగ్య దృష్ట్యా ప్రవేశ పెట్టిన కంటి వెలుగు దేశానికి ఆదర్శమని అన్నారు. సర్వేంద్రియానం నయనం ప్రధానం, ప్రజల కంటి సమస్యలు తీర్చే చక్కని మార్గం కంటి వెలుగని, అంధత్వ రహిత తెలంగాణ కంటి వెలుగు కార్యక్రమ లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో నందికొండ మున్సిపల్ కౌన్సిలర్‌లు మంగతానాయక్, నాగ శిరీష మోహన్‌నాయక్, ఈర్ల రామకృష్ణ, నిమ్మల ఇందిర, ఆదాస్ నాగరాణి విక్రమ్, మున్సిపల్ కమీషనర్ రవీందర్‌రెడ్డి, ఎస్సై రాంబాబు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బీర్ల ఫౌండేషన్ ఆర్థిక సహాయం



**ఆత్మకూర్(ఎం), జనవరి 19(మనం న్యూస్) :** ఆత్మకూరు మండలానికి చెందిన మరాఠి వీరయ్య ఇటీవల మృతిచెందగా వారిది నిరుపేద కుటుంబం కావడంతో గురువారం టిపిసిసి ప్రధానకార్యదర్శి, ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బీర్ల అయిలయ్య సహకారంతో 5వేల రూపాలయను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, సర్పంచ్ జన్నాయికోడె నగేష్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోతగాని మల్లేశం, వార్డుసభ్యులు కోరె మల్లేషం, ఎలిమినేటి మురళీ, యపాక్స్ డైరెక్టర్ నోముల వెంకట్‌రెడ్డి, నాయకులు నర్సయ్య, భాస్కర్, శ్రీను, బాలకృష్ణ, సుధాకర్, సత్యనారాయణ, పరుషరాములు, అనీల్, కిరణ్, మహేష్, హరీష్, రాజు, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## 22న మోదుగు రేకుల పుస్తకావిష్కరణ



**ఆత్మకూర్(ఎం), జనవరి 19(మనం న్యూస్) :** ఈనెల 22న మోత్కూరు ప్రజాభారతి సాహితీ సంస్థ ఆధ్వర్యంలో మోత్కూరు, ఆత్మకూరు గమండల పరిధిలోని చెందిన ప్రతిభామూర్తుల పరిచయాలతో కూడిన మోదుగు రేకులు గ్రంధావిష్కరణ కార్యక్రమం జరగనున్నట్లు సంస్థ అధ్యక్షులు ఉప్పలయ్య ప్రధానకార్యదర్శి మర్రి జయశ్రీ తెలిపారు. గురువారం యాదగిరిగుట్టలో ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ గొంగిడి సునితా మహేందర్‌రెడ్డికి ఆహ్వానపత్రిక అందజేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్, మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ ఏనుగు నర్సింహరెడ్డి, జాతీయ ఉత్తమ సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ, కూరెళ్ల విఠలాచార్య, అభినయ శ్రీనివాస్ తదితరులు పాల్గొననున్నట్లు తెలిపారు. వారి వెంట ప్రజాభారతి పూర్వ అధ్యక్షులు దేవినేని అరవిందరాయుడు, దర్శనం వెంకన్న, మెరుగు మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## ఇఅక్రమ పట్టాలను వెంటనే రద్దు చేయాలని తహసీల్దార్‌కు వినతి

### ....పోలేపల్లిరాంనగర్ గ్రామ సర్పంచ్ కాసోజు బ్రహ్మాచారి



**చింతపల్లి జనవరి 19(మనం న్యూస్):** నల్గొండ జిల్లా చింతపల్లి మండలంలోని పోలేపల్లిరాంనగర్ గ్రామంలోని 240 సర్వే నంబర్‌లో ప్రభుత్వ భూమి కలదని, కొంతమంది ఆ భూమిల్లో అక్రమ పట్టాలు తీసుకోవడం జరిగిందని వెంటనే వాటిని రద్దు చేయాలని కోరుతూ గ్రామ సర్పంచ్ కాసోజు బ్రహ్మాచారి తహసీల్దార్ విశాలక్ష్మీకి గురువారం ఫిర్యాదు చేశారు. గతంలో ప్రభుత్వ భూమిని అర్హులైన రైతులకు గుర్తించి ఇవ్వాలని జిల్లా కలెక్టర్, ఆర్‌డీవో, ఎంపీడీవో, ఎంఆర్‌ఓకు పలు సార్లు ఫిర్యాదు చేసిన ఫలితం లేకపోయిందని ఆయన వాపోయ్యారు. సాగు చేయని వారికీ ఇచ్చిన పట్టాలను వెంటనే రద్దు చేసి 40 సంవత్సరాల నుంచి కష్టపడి సాగు చేసుకుంటున్న రైతులకు ప్రభుత్వ భూమిలో పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో త్వరలోనే ఈ విషయంపై జిల్లాకలెక్టర్ దృష్టికీ తీసుకెళ్తానని మీడిమాతో స్పష్టం చేశారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎన్‌టిఆర్

### 3వ వార్డు కౌన్సిలర్ సామినేని నరేష్



**కోదాడ, జనవరి 19, మనం న్యూస్:** దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు మహనీయుడు నేటి రాజకీయ నాయకులకు ఆదర్శప్రాయుడని బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేద ప్రజల కోసం అనేక పథకాలను రూపోందించిన ముఖ్యమంత్రి అని కోదాడ 3వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ సామినేని నరేష్ అన్నారు.బుదవారం తమ్మరబండపాలెంలో మూడవ వార్డు కౌన్సిలర్ సామినేని నరేష్ ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంద్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు 27వ వర్ధంతి సందర్బంగా నందమూరి తారక రామారావు విగ్రహంతో తమ్మర వీధులలో భారీ ర్యాలీ నిర్వహించి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్బంగా పలువురు టిడిపి నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతి ప్రతి ఒక్కరు నిర్వహించుకోవాలని అన్నారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలుగువారి ఆత్మ గౌరవాన్ని కాపాడి తెలుగు ప్రజల కీర్తిని ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన ఘనత నందమూరి తారక రామారావుదని అన్నారు.నేటి సమాజంలో బడుగు బలహీన వర్గాలకు అనేక పథకాలు అందుతున్నాయి అంటే దానికి కారణం ఎన్‌టిఆర్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి నంబూరి సూర్యం, పట్టణ అధ్యక్షులు ఉప్పుగుండ్ల శ్రీనివాసరావు, తోండపు సతీష్,కనగాల రాధాకృష్ణ, కోదాటి లక్ష్మీనారాయణ, ఉన్నం హనుమంతరావు, కోదాటి గురవయ్య, మందరపు శ్రీను,యర్ర రాధ, మందరపు అనంతరాములు, బత్తినేని నాగేశ్వరరావు, బొల్లు రామకృష్ణ, తమ్మినేని బాబు, యర్ర నర్సయ్య, నాయకులు ,కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## గొడుకొండ్ల(వీ.టి.గర్)లో డ్రైనేజీ నిర్మాణ పనులకు మోక్షం: ఎమ్మెల్యే



**చింతపల్లి జనవరి 19(మనం న్యూస్):** చింతపల్లి మండలం గొడకొండ్ల గ్రామపంచాయతీలోని వెంకటేశ్వరనగర్ (మాల్)లో సాగర్–హైదరాబాద్ రహదారికి ఇరువైపుల రెండు మురికికాల్వలు(డ్రైనిజీ నిర్మాణ)పనులకు మోక్షం లభించిందని దేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. గురువారం ఆయన రహదారికి ఇరువైపుల ఉన్న రెండు ప్రధాన మురికి కాల్వలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ మేరకు పట్టణంలోని వ్యాపారస్థులను డ్రైనేజి నిర్మాణానికి అందరూ సహకరించాలన్నారు. వర్షం కురిసినప్పుడు మురికి నీరు పలుదుకాణాల్లోకీ వెళ్లడం ద్వారా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వ్యాపారస్థులు వాపోయ్యారు. త్వరలో మురికి కాల్వల నిర్మాణ పనులకు సీఎం కేసీఆర్ ప్రభుత్వం రూ. 5 కోట్ల మంజూరు చేశారని, త్వరలో వాటికీ శంకుస్థాన చేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.ఆయన వెంట నల్గొండ జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ స్టాడింగ్ కమిటీ ఛైర్మన్, జడ్పీటీసీ సభ్యురాలు కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి, గొడుకొండ్ల గ్రామ సర్పంచ్ కొండూరి శ్రీదేవి శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు మాస భాస్కర్, బాదేపల్లి పులిరాజ్ గౌడ్, నిరంజన్ గౌడ్, గొడుకొండ్ల బీఆర్ఎస్ గ్రామశాఖాధ్యక్షుడు ఆకుతోట నరసింహా, ఆలయ కమిటీ ఛైర్మన్లు మల్లోజు జగన్‌చారి, కాశగోని యాదయ్య, గ్యార పోషయ్య, ఎండి.అజీం, రత్నాల వేణు పాల్గొన్నారు.

## గట్టుపీర్ల దర్గా ఉర్సు ఉత్సవాల పత్రిక విడుదల

**చింతపల్లి జనవరి 19(మనం న్యూస్):** పోలేపల్లి రాంనగర్ గ్రామ శివారుల్లోని గట్టు పీర్ల దర్గాఉర్సు ఉత్సవాలకు సంబంధించిన గోడ పత్రికను ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ గురువారం విడుదల చేశారు. ఈ నెల 21 నుంచి 23 వరకు అత్యంత వైభవంగా నిర్వహించేందకు తగిన ఏర్పాట్లు పూర్తి చేశామని గట్టుపీర్ల నిర్వహకులు ముజవర్ నిరంజన్, పడకంటి జంగయ్య, బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.